క్లుప్తంగా

ముమ్మరంగా వాహనాల తనిఖీ



బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద సోమవారం ఎస్‌ఐ విశ్వనాథనాయుడు సిబ్బందితో కలసి వాహనాలను తనిఖీ చేశారు. వాహనాల రికార్డులను, డ్రైవింగ్ లైసెన్స్‌లను పరిశీలించారు. సక్రమంగా రికార్డులేని వాహనలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డు లేని వాహనాలను తిప్పితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సమత సైనిక్ దళ్ అధ్యక్షురాలిగా వనమ్మ



నాగలాపురం: సమత సైనిక్ దళ్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సోమవారం మండల అధ్యక్షురాలిగా కె.వనమ్మ, మండల సెక్రటరీగా వై.వేదాచలం, సత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఎస్.రాములను నియమించారు. తిరుపతి జిల్లా అధ్యక్షుడు పి.వేదముత్తు, తిరుపతి జిల్లా న్యాయ సలహాదారుడు బి.జానయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.

20 మద్యం బాటిళ్ల పట్టివేత

బుచ్చినాయుడుకండ్రిగ: చల్లమాంబపురం గ్రామం వద్ద కేటీరోడ్డుపై సోమవారం చేపట్టిన వాహనాల తనిఖీలో 20 మద్యం బాటిళ్లు పట్టుకున్నట్లు ఎస్‌ఐ విశ్వనాథనాయుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ చల్లమాంబపురం గ్రామానికి చెందిన పెరుమాళ్, వీరాస్వామి ద్విచక్ర వాహనంపై 20 మద్యం బాటిళ్లు తీసుకెళ్లుతుండగా పట్టుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ విశ్వనాథనాయుడు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుల్ రేగన్, పాల్గొన్నారు.

రాజీయే రాజమార్గం



శ్రీకాళహస్తి: రాజీమార్గమే రాజమార్గమని శ్రీకాళహస్తి న్యాయస్థానం జిల్లా అదనపు న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ అన్నారు. పట్టణంలోని న్యాయస్థానం భవనంలో సోమవారం పోలీసుశాఖతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన జరిగే జాతీయ లోక అదాలత్‌ను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. న్యాయమూర్తులు బేబీరాణి, కృష్ణప్రియ, డీఎస్పీ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో అగ్ని ప్రమాదం



రేణిగుంట: మండలంలోని జీవాగ్రం కూడలి వద్ద ఉన్న సెయింట్ లూక్ లూథరన్ చర్చిలో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. చర్చిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. స్థానికులు గుర్తించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో అగ్నిమాపక వాహన సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. చర్చిలో ప్రార్థన మైకులు, కుర్చీలు, ఫర్నిచర్, వస్తు సామగ్రి కాలిపోయాయి.

గ్రీవెన్స్‌కు వినతుల వెల్లువ

బుచ్చినాయుడుకండ్రిగ: మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహసీల్దార్ సుబ్రమణ్యంకు ప్రజలు సమస్యలపై వినతులను అందజేశారు. భూ ఆక్రమణలు, శ్మశానాలకు రోడ్డు వేయాలని, చెరువు ఆక్రమణలు వంటి వినతులను అందజేశారు. గ్రీ వెన్స్‌డేలో వచ్చిన వినతులను విచారించి, తక్షణమే పరిష్కరించాలని వీఆర్‌ఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు చంద్రబాబునాయుడు, మండల సర్వేయర్ వెంకట్రామయ్య, వీఆర్‌ఓలు, పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని 16 లే అవుట్లలో నిర్మిస్తున్న పక్కాగృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హౌసింగ్ డీఈ సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఆయన బుచ్చినాయుడుకండ్రిగలోని ఎంపీడీఓ కార్యాలయంలోని హౌసింగ్ సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్‌తో ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏఈ సుబ్రమణ్యం, సిబ్బంది యుగంధర్, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంతోషంగా జరుపుకోండి

శ్రీకాళహస్తి: వినాయక చవిని అందరూ సంతోషంగా చేసుకోవాలని ఆర్డీఓ రవిశంకర్‌రెడ్డి, డీఎస్పీ నరసింహమూర్తి సూచించారు. వినాయక ప్రతిమలు ఏర్పాటు చేసేవారు పాటించాల్సిన నిబంధనపై సోమవారం ఆర్డీవో రవి శంకర్‌రెడ్డి, డీఎస్పీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వినాయక ప్రతిమలు ఏర్పాటు చేసుకోవాలనుకునేవారు సింగిల్ విండో ద్వారా ఆన్‌లైన్ అనుమతి పొందాలని తెలిపారు. ఈసేవ కేంద్రాల్లో దీనిపై పూర్తి వివరాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పేదల గుండె సవ్వడి వైఎస్సార్



శ్రీకాళహస్తి: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



శ్రీకాళహస్తి: వైఎస్సార్ విగ్రహం వద్ద అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



రేణిగుంట: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

● వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి

శ్రీకాళహస్తి: పేద గుండెల సవ్వడి దివంగత మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి కొనియాడారు. శ్రీకాళహస్తి పట్టణంలోని వైఎస్సార్ కూడలి వద్ద సోమవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు. ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులు, నాయకులు, కార్యకర్తలకు పంచి పెట్టారు. పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, నాయకులు బర్రి హేమభూషణ్‌రెడ్డి, ఉన్నం వాసునాయుడు, వయ్యాల కృష్ణారెడ్డి, పగడాల రాజు, మధుసూదన్‌రావు, చంద్రయ్యనాయుడు, శరవణ, పఠాన్ ఫరీద్, శివకుమార్‌యాదవ్, రవి, ఫజల్, ఆరిఫ్, సాగిరాబీ, లీలావతి, జయరామయ్య, కొల్లూరు హరినాయుడు, శేఖర్, జగదీశ్వరయ్య, పాండు, లీలా, పులి రామచంద్ర, శేఖర్, తీగల చిన్న, సురేష్, జీవీకే రెడ్డి, పెరుమాళ్, సందీప్, యానాదయ్య, ధన, మస్తాన్, ఆషా కిరణ్‌ఖ, అస్లాం, టైలర్ శ్రీను, నరేంద్ర, మునిరెడ్డి, వెంకటేశ్వర్లు నాయుడు, హరియాదవ్, రంగయ్య, గురునాగరాజు, నాగరాజు, నారాయణరెడ్డి, జిలానీ బాషా, రవి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ప్రజల ఆరాధ్య దైవం

రేణిగుంట: దివంగత ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం డాక్టర్ వైఎస్సార్ అని రేణిగుంట ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా రేణిగుంట మండల వైఎస్సార్ సీపీ నాయకులు పట్టణంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మాజీ డీసీసీబీ చైర్మన్ సిద్దాగుంట సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, శంకర్‌రెడ్డి, యోగేశ్వరరెడ్డి, రహీం, సర్పంచ్‌లు నగేషం, మునిశేఖర్‌రెడ్డి, మంజుల, ఉప సర్పంచ్ ఇర్ఫాన్, ఎంపీటీసీ ఆనందరావు, రసూల్, అరుణదేవి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

తారకరామానగర్‌లో..

మండలంలోని కరకంబాడి పంచాయతీ తారకరామానగర్‌లో జరిగిన కార్యక్రమంలో రమేష్, కాలేషా, రాజేష్, తహసీనా, షాహిద, ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

అలాగే శ్రీకాళహస్తి మండలం టీఎంవీ కండ్రిగలో బీసీ సెల్ నాయకుడు వడ్లతంగాళ్ బాలాజీప్రసాద్ రెడ్డి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు.

ఏర్పేడులో..

ఏర్పేడు: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం దివంగతనేత వైఎస్‌రాజశేఖరరెడ్డి వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు. ఏర్పేడులో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, వైస్‌ఎంపీపీ తిరుపతి జనార్దన్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు తాళ్లపాక నాగార్జునరెడ్డి, మాజీ సర్పంచ్ వీరరాఘవరెడ్డి, అంజిమేడులో సర్పంచ్ తాతేకాల్వ మోహన్‌రెడ్డి, కన్నలి లోకనాథరెడ్డి, రాజారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ఎండీపుత్తూరులో సర్పంచ్ మోహనప్రియ పాల్గొన్నారు. పాతవీరాపురంలో పార్టీ సర్పంచ్ మంజుల, మండల మాజీ అధ్యక్షుడు గురవారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మునిరత్నంరెడ్డి , సర్పంచ్ రాజ్యలక్ష్మి, నాయకులు చెంగల్‌రాయులు, చెంచుబాబు, రమణయ్య, సయ్యద్ కరీముల్లా, ప్రభు, ప్రభాకర్ రెడ్డి, పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురంలో...

నాగలాపురం: దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అపరంజిరాజు ఆధ్వర్యంలో పట్టణంలో టవర్‌క్లాక్ కూడలి వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ చిన్నదొరై సుధా, జనరల్ సెక్రటరీ శ్యామ్, జేసీఎస్ కన్వీనర్ మోహన్ మొదలియార్, వార్డు మెంబర్ ఉదయ్ కుమార్, చిరంజీవి, సీనియర్ నాయకుడు మహేష్ రెడ్డి, జగదీష్‌రెడ్డి, కులశేఖర్‌రెడ్డి, దేశన్, సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు చలపతిరాజు ఆధ్వర్యంలో పిచ్చాటూరు బైపాస్‌రోడ్డులో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. హరిచంద్రారెడ్డి పాల్గొన్నారు.

సత్యవేడులో అన్నదానం

సత్యవేడు: సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాతగా, పేదలకు గూడునిచ్చిన జనబాంధవుడిగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో నిలిచి పోయారని వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ కె.సుశీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సత్యవేడులో ఆయన విగ్రహానికి పార్టీ నాయకులు కలసి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె.చంద్రశేఖర్‌రెడ్డి, మస్తానీ, బెల్లు రమేష్, ఈ.గోవిందస్వామి, ఎంపీ రవి, శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎ.రవిరెడ్డి, కె. బాలయ్య, వీడీ శరవణన్, ఆరూరు శేఖర్, రాము, జి.శేఖర్, రాబిన్, రాబర్ట్, శ్రీనివాసులు రెడ్డి, ఢిల్లీబాబుయాదవ్, చిన్నబ్బ, పళణి, మాణిక్యం, టెంకాయల కృష్ణయ్య, సురేష్ పాల్గొన్నారు.

వరదయ్యపాళెంలో..

వరదయ్యపాళెం: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు దయాకర్‌రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం వరదయ్యపాళెం పంచాయతీ కార్యాలయ సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వరదయ్యపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మండల పార్టీ కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హరిబాబురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు, యూత్ కన్వీనర్ వినోద్‌యాదవ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి, మాజీ శ్రీకాళహస్తీశ్వరాలయ ట్రస్టు బోర్డు మెంబర్ పెద్దిరెడ్డి మల్లికార్జునరెడ్డి, ఎంపీటీసీ మణి, గిరిరెడ్డి, శివాయాదవ్, నాయకులు రమణయ్య, వేణు, సునీల్ తదితరులు ఉన్నారు.

తొండంబట్టులో..

మండలంలోని తొండంబట్టులో వైఎస్ఆర్ 15వ వర్ధంతి వేడుకలను పార్టీ నాయకులు దయాకర్, చిరంజీవి, సురేష్, నాదముని, చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొండంబట్టులోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కేవీబీపురంలో..

కేవీబీపురం (వరదయ్యపాళెం): కేవీబీపురంలో నిర్వహించిన వైఎస్ఆర్ 15వ వర్ధంతి సభలో వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్ మహానేత విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానికులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్మిక విభాగం అధ్యక్షుడు బీరేంద్ర వర్మ, మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య, బీసీ సెల్ నాయకులు లాల్‌బాబు యాదవ్, సీనియర్ నాయకులు భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.



ఏర్పేడు:అంజిమేడులో..



కేవీబీపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళి



తొండంబట్టులో..



వరదయ్యపాళెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ శ్రేణులు



సత్యవేడులో అన్నదానం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



నాగలాపురం: టవర్‌క్లాక్ కూడలిలో..

రాజీవ్‌నగర్‌లో ఇంటింటి సర్వే



రాజీవ్‌నగర్‌లో సర్వే చేస్తున్న సిబ్బంది

శ్రీకాళహస్తి: పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో ఇంటింటి సర్వే నిర్వహించారు. 57 బృందాలతో ఈ సర్వే నిర్వహించారు. 2005 మొదటి విడత, 2008–09 రెండో విడత, 2009–10 మూడో విడతగా 6,833 ప్లాట్లను రాజీవ్‌నగర్‌లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పంపిణీ చేశారు. తరువాత మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి గెలిచిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి జరిగిందని ఓ సర్వే నిర్వహించి, 3 వేల ప్లాట్లను రద్దు చేశారు. అనంతరం తమ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలకు రద్దయిన వాటిలో 1,500పైగా ఆక్రమించుకున్నారు. వెయ్యి పట్టాల్లో టిడ్కో ఇళ్లను ఏర్పాటు చేశారు. టిడ్కో ఇళ్లు 2017–18లో రద్దు అయిన వెయ్యి పట్టాల స్థలంలో చేపట్టారు. 6వేల ఇళ్లను నిర్మించాలని ప్రతిపాదించి ప్రారంభించారు. అయితే సంవత్సరంలోపు నిర్మాణం చేసి, ఇస్తామన్న టీడీపీ నాయకులు ఆ దిశగా సరైన కార్యక్రమం జరగకపోవడంతో 4వేల ఇళ్లను మాత్రమే నిర్మించారు. 2 వేలు పునాది దశలోనే ఆగిపోయాయి. అనంతరం గత ప్రభుత్వం జగనన్న కాలనీ పేరుతో 2వేల ఇళ్లను రాజీవ్‌నగర్‌కు ఎదురుగానే కేటాయించి ఇళ్ల నిర్మాణం , మౌలిక సదుపాయాలు సైతం చేపట్టారు. ఈ సమయంలో రాజీవ్‌నగర్‌లో రద్దు అయిన పట్టాలను వైఎస్సార్ సీపీ వారు ఆక్రమించుకున్నారని పెద్ద ఎత్తున ప్రచారం చేసి లబ్ధి పొందారు. అయితే టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత వైఎస్సార్ సీపీ నాయకులు ఆక్రమించుకున్నారని, ఏ విధమైన నోటీలు ఇవ్వకుండా తొలగించారు. ప్రస్తుతం రాజీవ్‌నగర్‌లో సర్వే పేరుతో 57 బృందాలను ఏర్పాటు చేసి, ఒకరోజులోనే సర్వే పూర్తి చేశారు. అయితే సగానికి పైగా లబ్ధిదారులు అమ్మేసుకున్నారు. పునాదులు, ఖాళీ స్థలాలకు సగానికిపైగా ఉ న్నాయి. ఖాళీ స్థలాలు, పత్రాలు లేని స్థలాలు గుర్తించి వాటిని కూటమి కార్యకర్తలకు కట్టబెట్టాలనే ఈ సర్వే నిర్వహించారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే వివరాలు ఆర్డీఓ రవిశంకర్‌రెడ్డికి చేరిన తరువాత వివరాలు వెల్లడిస్తామన్నారు. దీనిపై ఆర్డీఓను వివరణ కోరగా గత మూడు నెలలుగా రాజీవ్‌నగర్‌పై అనేక ఆరోపణలు రావడంతోనే ఈ సర్వే నిర్వహించామని, దానిపై క్షుణ్ణంగా పరిశీలించి కలెక్టర్ దృష్టికి తీసుకెళతామన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ రవిశంకర్‌రెడ్డి

ఏర్పేడు: మండలంలోని వికృతమాలలో పరిశ్రమ స్థాపనలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు పూర్తి స్థాయి నష్టపరిహారం చెల్లించాలని సోమ వారం శ్రీకాళహస్తి ఆర్డీఓ రవిశంకర్‌రెడ్డికి రైతులు ఫిర్యాదు చేశారు. 1978లో వికృతమాల రెవెన్యూ లోని సర్వే నంబర్లు 946–19, 936–19, 1112–19, 23308–1, 2662–19,805–19లోని 32 ఎకరాల డీకేటీ భూములను ప్రభుత్వం ఏడుగురు రైతులకు పట్టాలు మంజూరు చేసిందన్నారు. అప్పటి నుంచి భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం జియో పరిశ్రమ కోసం రైతుల నుంచి భూములను సేకరించినట్లు తెలిపారు. భూములు ఇవ్వబోమని రైతులు కోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు. బలవంతంగా రైతుల నుంచి లాక్కొని, ఎకరాకు రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షలు విలువచేసే భూములకు కేవలం రూ.15 లక్షలు వంతున చెల్లించి, చేతు లు దులుపుకున్నట్లు వెల్లడించారు. మిగిలిన నష్టపరిహారాన్ని చెల్లించలేదని వాపోయారు. వెంటనే తమ భూములకు నష్టపరిహారం చెల్లించాలని ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. రైతులు కరీముల్లా, మురగప్ప, వెంకటముని, రమేష్, చలపతి పాల్గొన్నారు.

సీఐ జయచంద్రకు సన్మానం



సీఐ జయచంద్రను సన్మానిస్తున్న నాయకులు

ఏర్పేడు: నూతన సీఐ జయచంద్రను సోమవారం ఏర్పేడు పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. ఇటీవల ఏర్పేడు నూతన సీఐగా జయచంద్ర బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సీఐని మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించారు.వైస్ ఎంపీపీ తిరుపతి జనార్దన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు మన్నెం రాజారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, మాజీ డైరెక్టర్ సయ్యద్ కరీముల్లా సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, నారాయణ, రాజ్యలక్ష్మి, మాజీ సర్పంచ్ వీరరాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని పీవీరోడ్డులో ఉన్న అంకాళమ్మ ఆలయం వద్ద సోమవారం అమావాస్యను పురస్కరించుకుని నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్‌రావు, యశ్వంత్‌రావు, ఉమేష్‌రావు, క్రాంతికుమార్, డాక్టర్ కృపానిధి, ఉపేందర్‌రెడ్డి, రాఘవేంద్ర, సావిత్రి బాయి, మాధ వ, సాయి, సుశీల, బాబు, వినీత్‌రెడ్డి, నాగేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం



నారాయణవనంలో అల్పాహారం పంపిణీ



బుచ్చినాయుడుకండ్రిగలో అన్నదానం చేస్తున్న నూకతోటి రాజేష్

నారాయణవనం: ప్రజా సేవల రూపకర్త, మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు చిరస్మరణీయమని వైఎస్ఆర్ సీపీ సత్యవేడు సమన్వయకర్త నూకతోటి రాజేష్ పేర్కొన్నారు. సోమవారం వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఉదయం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి రాజేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్పాహారం పంపిణీ చేశారు. మండల కన్వీనర్ సారకాయలు, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు బీరేంద్రవర్మ, భానుప్రకాష్‌రెడ్డి, అన్నాదొరై, కిరణ్, కేజీ రవి, రాజారెడ్డి, గురుస్వామి, పళణిరెడ్డి, సుబ్రమణ్యంయాదవ్, వెంకటేష్, హేమచంద్రారెడ్డి, దొరైరాజ్, ఏలుమలై, పీజీ బాబు, తిరువేంగడం, వైస్ ఎంపీపీ శివశంకర్, ఎంపీటీసీ సభ్యులు రవి, పొన్నుస్వామి, శంకరయ్య, సర్పంచ్‌లు సాయిరవి, తుంబూరు నాగూరు, సుబ్రమణ్యం రెడ్డి, తిరువట్యం నాగూరు, గుణశేఖర్, మురళి, బాలాజీ, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని డీకే పాళ్యంలో యువనాయకుడు కిరణ్ నేతృత్వంలో వైఎస్ఆర్‌కు నివాళులర్పించి, అన్నదానం చేశారు. జీఎన్ కండ్రిగలో ఉపసర్పంచ్ మురళి నాయకత్వంలో వైఎస్ఆర్‌కు నివాళులర్పించారు. పాలమంగళంలో సర్పంచ్ ప్రేమలతారాజారెడ్డి, మాజీ ఎంపీపీ సుబ్బరాయశెట్టి నేతృత్వంలో వర్ధంతి కార్యక్రమం చేపట్టారు.

మరపురాని మహానేత వైఎస్సార్

బుచ్చినాయుడుకండ్రిగ: మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ తెలిపారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ సీపీ కార్మిక విభాగం అధ్యక్షుడు బీరేంద్రవర్మ, జిల్లా నాయకులు భానుప్రకాష్‌రెడ్డి, సత్యవేడు నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్, జిల్లా వైఎస్ఆర్ సీపీ ప్రధాన కార్యదర్శులు మణినాయుడు, సాయినాయుడు, గురునాథం, గెడితోట్టి గురవయ్య, నాయకులు అజయ్‌కుమార్ రెడ్డి, సముద్రాల అశోక్, జయచంద్రనాయుడు, కోటేశ్వరరావు, వేంకటేశ్వర్లు, అమరలింగయ్య, కిరణ్‌యాదవ్, దేవదాసురెడ్డి, హేమంత్, వేంకటేష్, కత్తి సురేష్, ప్రసాద్, పరంధామయ్య, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో నందమూరి రామకృష్ణ

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామివారిని సోమవారం మాజీ ముఖ్యమంత్రి నందమూరి రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయాధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు ఆయన్ని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

డీఎల్‌పీఓ విచారణ

రేణిగుంట: మండలంలోని కరకంబాడి పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన రామాంజనేయరెడ్డి అవినీతి, అక్రమాలపై ఫిర్యాదులు అందడంతో సోమవారం కరకంబాడి పంచాయతీ కార్యాలయంలో ఆయన్ని డీఎల్‌పీఓ ప్రభురెడ్డి విచారించారు. ఆయన బదిలీపై వెళ్లిన సమయంలో ప్రస్తుత కార్యదర్శి యూసుఫ్‌ఖాన్‌కు పంచాయతీ రికార్డులను ఇవ్వకపోవడం, 2022–23 సంవత్సరంలో పంచాయతీ పరిధిలోని తారకరామానగర్‌లో ఎక్కువగా ఇంటి పన్నుల కోసం రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు అక్రమంగా వసూలు చేశాడన్న ఫిర్యాదులపై ఆయన సమగ్రంగా విచారించారు. ఆడిట్ జరుగుతోందని, 10రోజుల్లో రికార్డులు ప్రస్తుత కార్యదర్శికి అప్పగిస్తానని రామాంజనేయరెడ్డి రాతపూర్వకంగా వివరణ ఇచ్చారు. అలాగే ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై బాధితులను విచారించారు.

ఆగమోక్తంగా అమావాస్య ఉత్సవం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం అమావాస్య ఉత్సవం ఆగమోక్తంగా నిర్వహించారు. ఆలయ అలంకార మండపంలో జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీవ్వరస్వామివారికి పలు అభిషేకాలు చేవారు. అనంతరం విశేషంగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం చప్పరాలపై కొలువుదీర్చి పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఆలయాల్లో అమావాస్య పూజలు

నారాయణవనం: మండలంలోని పలు ఆలయాల్లో సోమవారం అమావాస్య పూజలు నిర్వహించారు. స్థానిక సొరకాయలస్వామి ఆలయంలో ఉదయం మూలవర్లకు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి, సుగంధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలను పంచిపెట్టారు. తమిళనాడు నుండి అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకుని అన్నప్రసాదాలను అందుకున్నారు. వీరరాఘవస్వామి దేవస్థానంలో మధ్యాహ్నం జరిగిన అమావాస్య పూజల్లో మహిళలు, భక్తులు సామూహిక అర్చనలో పాల్గొన్నారు. ఆలయాన్ని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. కైలాసనాథకోనలోని శివశక్తి, శాంతి ఆశ్రమాలలో అమావాస్య పూజలను నిర్వహించారు. కైలాసనాథకోనకు వచ్చిన భక్తులు, పర్యాటకులు ఆశ్రమాలలో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

విద్యతోనే కాలనీల అభివృద్ధి



దుస్తులు, విద్యాసామగ్రి అందజేస్తున్న మునిశేఖర్

ఏర్పేడు: ఎస్టీలు చదువుకుంటే తమ కాలనీలను అభివృద్ధి చేసుకోవచ్చని యువనేస్తం అసోసియేషన్ సంస్థ వ్యవస్థాపకుడు మునిశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని చిందేపల్లి ఎస్టీ కాలనీలో విద్యార్థులకు నూతన దుస్తులు, విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో విజ్ఞానంతోపాటు మంచి ఉద్యోగాలు పొందవచ్చన్నారు. గిరిజనులు చదువుకు దూరంగా ఉంటున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను చదివించాలని సూచించారు. గిరిజనుల అభ్యున్నతి కోసం తమవంతు సేవ చేస్తున్నట్లు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి వారి ఎదుగుదలకు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో యువనేస్తం అసోసియేషన్ సంస్థ అధ్యక్షుడు వినోద్, మండల కో–ఆర్డినేటర్ అరుణ పాల్గొన్నారు.